# సెంటర్ సెన్సేషన్

గంటి రమాదేవి రూపిణి



మూ ఉ ఎనభై డిగ్రీల కోణంలో అతని కన్ను తిరిగింది. హోటల్ కాంటినెంటల్ 'బాంక్వెట్ హాల్'లో "ఎక్సెల్ ఎక్స్‌పోర్ట్స్" కంపెనీ వాళ్ళ పార్టీ నడుస్తోంది.

నిమ్మపండు రంగులో, ఆరోగ్యంగా, ఎత్తుగా, ఠీవిగా, నవనీత్ వడ్డా. ఎం.డి. భార్య ముట్టుకుంటే నవనీతంలా కరిగిపోతుంది!

ఓ పక్క మార్కెటింగ్ మేనేజర్ భార్య స్వరూపరాణి. నల్లని వత్తయిన జుట్టు, చందమామలాంటి ముఖం, నాభి దిగువగా జారుతూ చీర, జారిపోతూ, నున్నటి తెల్లటి గోవా బీచ్ ఇసుక తిన్నెలని గుర్తు చేస్తూ — మార్కెటింగ్ మేనేజర్ ఫణిక్కర్, అక్కడే వున్నాడు.

సెక్రటరీ కం ఫైనాన్స్ మేనేజర్ భార్య, హేమమాలిని బుగ్గల నునుపును మరిపింపజేస్తూ, వైజయంతి సంతానం మిలమిల మెరుస్తోంది.

ఆ ప్రక్కన ఆర్ & డి సైంటిస్ట్ మిశ్రా భార్య — మోహిని. కదిలే చేపలలాటి కళ్ళు, స్వచ్ఛమైన నీళ్ళలో కదిలే చేపలా మెరుపులాంటి వంటి మెరుపు — తియ్యటి, చల్లటి, రసాలూరె, రసగుల్లాలాటి మోహిని.

ఆ పైన, పర్సనల్ అసిస్టెంట్ టు ఎం.డి — మిస్ మోనికా నాయర్. తొడల వరకు స్కర్ట్, ఆ పైన షర్ట్. కనుపించే శరీరం, కనుపించని శరీరాన్ని, "ఇంట్రాపొలేషన్"తోనో "ఎక్స్‌ట్రాపొలేషన్"తోనో లేదా మరో "మాథమేటికల్ ఫార్ములా"తోనే తెలుసుకోమని కవ్వించే పిక్కలు. కరివేరు పూల రసం తీసి పెదాలకు పూసినట్టు ఎర్రటి పెదాలు. బాగా పండిన కేరళ పనస తొనల శరీరపు ఛాయ. కేరళైట్స్‌లో మోనికా అంత తెలుపు ఛాయ చాలా అరుదు.

కరుణాకర్ తన చూపు తిప్పి, ఎదురుగా వున్న శేషాద్రి మీద తిప్పాడు.

గ్లాసులో ఎర్రటి ద్రాక్షరసం. షావాలేస్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ వైన్, వాళ్ళ గొంతులో నుంచి శరీరానికి, గుండె ద్వారా మెదడుకు చేరుతోంది. చాలా హాయిగా హుషారుగా, ఉల్లాసంగా ఫీలవుతున్నారు.

చూసే వాళ్ళకు వాళ్ళు మంచి మిత్రులు!

లోలోపల వాళ్ళు బద్ధ శత్రువులు!!

కనిపించని కత్తులతో ఒకళ్ళనొకళ్ళు పొడుచుకుంటామని చూసే వాళ్ళే!!

ఎం.డి. వడ్డాలో కరుణాకర్‌కి చనువెక్కువ. అదే చనువు శేషాద్రికి లేదు. శేషాద్రి ఫణిక్కర్ మనిషి.

నాకే కనుక ఎం.డి క్లోజయి వుంటే ఈ "కర్" గాణ్ణి ఛాప్టర్ క్లోజ్ అయి వుండేది అనుకుంటాడు శేషాద్రి.

ఇద్దరూ సేల్స్‌మెన్లే!

కరుణాకర్ ఒక స్లోగన్ చెప్తాడు.

కరుణా ఈజ్ మై నేమ్!
ఐ యామ్ ఎక్స్‌పర్ట్ ఇన్ సెక్స్ గేమ్!!
నోవన్ కెన్ బీట్ మై ఫేమ్!!!
ఐ విల్ నెవ్వర్ డూ ది సేమ్!!!!

కరుణాకర్ అందంగా వుంటాడు. తన వాక్చాతుర్యంతో ఏజంట్స్‌ని బోల్తా కొట్టించగలడు.

ఉత్తరధృవంలో ఎస్కిమోలకు ఫ్రిజ్ అమ్మగలడు! దక్షిణధృవంలో పెంగ్విన్స్‌కు ఐస్ క్రీము తినిపించగలడు!! అదే టెక్నిక్ ఆడవాళ్ళతో వుపయోగించి తనకు కావలసినది పొందగలడు! కరుణాకర్ అందగాడు!! మోడ్రన్ కాసినోవా!!

మాడిపోయిన అట్లు పెనం మొహం శేషాద్రిది. దానికి తోడు "ముట ముట" లాడుతూ మొహం. ఏరికోరి బంగారు తీగెలాటి అమ్మాయి కామేశ్వరి బాలను వివాహమాడాడు. శేషాద్రిని చూసి వాంతి చేసుకోబోయి, కూలుతున్న ఇల్లు చూసి, జబ్బు తండ్రిని చూసి, ఎండిన అక్కను చూసి, ఆపుకుని, "ఊ"నని తలూపింది. కామేశ్వరి బాల శేషాద్రితో సరిగా వుండేదేమో — ఆ 'ధుమధుమ' లేకపోతే... అందం యొక్క ఆకర్షణ క్షణికమే — ఆత్మీయత అనంతమైనది కదా! శేషాద్రికి అది తెలిస్తేగా...

కరుణాకర్ సేల్స్ టార్గెట్ దాటి డెబ్బైలక్షల ఎనభై వేలు ఎక్కువ చేసాడు. దాని మీద ఒక శాతం కమిషన్ వస్తుంది అతనికి — ఏడు వేల ఎనిమిది వందలు. శేషాద్రి సేల్సులో చాలా వెనకబడి వున్నాడు. అందుకే కసి!

అమ్మాయిలతో హిట్! పనిలో పర్ఫెక్ట్... పైగా ప్లీజింగ్ పర్సనాలిటీ... ఇవన్నీ కరుణాకర్ ఎస్సెట్స్...

వీణ్ణి రాకెట్‌తో కొట్టేస్తే! శేషాద్రి మనసులో ఆలోచన.

శేషాద్రి నెమ్మదిగా అన్నాడు పైకి.

"చూసావా? నవనీత్ వడ్డా ఎంత బాగుందో! ఆ అందమంతా వాళ్ళు తినే గోధుమ రొట్టెలలో వుంది —"

"పంజాబీ కదా!"

"దాన్ని కమలా ఫలంలా వలిచి లోపల తొనలు చూడాలని వుంది —"

గుటుక్కున పొలమారింది కరుణాకర్‌కి!

"ఏం ఏంటి నువ్వంటున్నది? మన ఎం.డి భార్య —"

"ఐతే! మెత్తగా స్పాంజిలా వుంటుందేమో. చందమామలా తెల్లటి శరీరం — ఆ...ఆ... చంద్రుడిలో మచ్చలా — ఆ..."

"ఎం.డికి తెలిస్తే —"

"డోన్ట్ కేర్! ఆ మోనికా చూడు — తొడల వరకు ప్రదర్శిస్తూ, దీన్ని పిక్క పాయసం పెట్టాలి —"

"ఏయ్ శేషాద్రీ —"

## పెద్దలకు మాత్రమే

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

శేషాద్రిలో కసి పెరుగుతోంది. ఈ వెధవ కరుణాకర్ గాడికి వీళ్ళనంటుంటే బాధలా వుంది... వావనీ వెధవని.

"మాడు — ఆ వైజయంతీ — ఆ స్వరూపరాణి — బొడ్డు క్రింద ఇంకో రెండంగుళాలు జారిస్తే — అంతా గోయిందా —"

"శేషాద్రీ — వీళ్ళంతా మనవాళ్ళు — వాళ్ళని గురించి అలా మాట్లాడకూడదు —" కరుణాకర్ అన్నాడు.

"పరాయి వాళ్ళని అనొచ్చా —"

"లేకపోతే కష్టంగదా — ఓ పని చేద్దాం — రేపు మనం అలా బయటికి వెళ్ళి, అక్కడ నీ ఇష్టం వచ్చిన వాళ్ళని ఇష్టం వచ్చినట్టు అను — ఐ విల్ ఆల్సో ఎన్‌జాయ్!"

"సరే! వట్టి మాటలేనా — చేసేదేమయినా? వుంది —"

"నీ కిష్టమైన సెలక్ట్ చెయ్యి. నేను స్నేహం పెంచుకుని నీకు ప్రూఫ్ ఇస్తా'

శేషాద్రిలో ఈర్ష్య అనే అగ్నిపర్వతం బద్దలయింది.

"అంటే — అంటే నువ్వే పెద్ద పోటుగాడివి — నేనో ఎదవని. అంతేనా — ఒరే — ఒరే "కర్"గా ఛాలెంజ్...'

"ఒకే! శేషా! నువ్వే చేసుకో — చూసుకో — "

"చేస్తే ఏమిస్తావ్? — "

కరుణాకర్ ఓ క్షణం ఆలోచించాడు. శేషాద్రికి తాగింది తలకెక్కినట్టుంది... పేలుతున్నాడు.

"నాకు ఏడువేల ఎనిమిది వందలు వచ్చింది. అందులో ఎనిమిది వందలు వుంచుకుని, నీకు ఏడు వేలిచ్చేస్తాను. నువ్వు సాధించలేక పోతే నాకు వెయ్యి రూపాయలివ్వాలి — ఒకే!"

"ఒకే! గేమ్!"

"ఎస్ — కరుణా ఈజ్ మై నేమ్!

ఐ యామ్ ఎక్స్‌పర్ట్ ఇన్ సెక్స్ గేమ్!!"

"రేపు ఎక్కడ కలుద్దాం — "

"వస్త్ర విహార్! సిటీలో పెద్ద బట్టల దుకాణం — అక్కడకు "అప్సరసల్లాటి ఆడవాళ్ళు చాలా మంది వస్తారు. ఇక నువ్వు సెలక్ట్ చేసుకోడం — మాట కలపడం — ఆ తర్వాత బెడ్ రూంలో తనువు తనువు కలపడం —"

హాలులో డిన్నర్ సెర్వ్ అవుతోంది. అందరూ, పాప్‌కార్న్ సూప్ తాగుతున్నారు. నవనీత్, స్వరూపరాణి, వైజయంతి, మోనికా, మోహిని కూడా వున్నారు.

పాపం! వాళ్ళెవరికీ శేషాద్రి "బెడ్" సంగతి తెలీదు. తెలిస్తే! అక్కడకు ఆమడ దూరంలోకి కూడా వాళ్ళు రారు!

శేషాద్రి వెయ్యి రూపాయలు పోతాయా! ఏడువేలు వస్తాయా!

కరుణాకర్ తన ఏడువేలకు ఇంకో వెయ్యి కలుపుకున్నాడు — ఎనిమిది వందలు వేరే ఎకౌంట్‌లో పెట్టాడు.

* * *

పదిన్నరకు "వస్త్ర విహార్" దగ్గిర, కాపువేసారు. కరుణాకర్, శేషాద్రి. పెద్ద ఎక్స్‌పోర్ట్ కంపెనీ సేల్సుమెన్‌లు — సాధారణ పోకిరీల్లా —

ఎందరో లోపలికి వెడుతున్నారు. కళ్ళతో తినేస్తున్నాడు శేషాద్రి.

పట్టు చీరెలు, పంజాబీ డ్రెస్సులు, పట్టు పరికిణీలు, పావడాలు, సింథటిక్ చీరెలు, ఆర్టిఫిషియల్ సిల్క్ చీరెలు — నేలి రంగువి, ఆకు పచ్చవి, ఏపిల్ రెడ్‌వి — పువ్వులంచులవి అద్దకాలవి...

ఎందరో వెడుతున్నారు —

హఠాత్తుగా శేషాద్రి కళ్ళు మెరిసాయి.

"అదిగో — ఆ అమ్మాయి — అదే నా టార్గెట్ —" అన్నాడు.

కరుణాకర్ చూసాడు.

మేలిమి బంగారపు తీగలా వుంది. ఆకాశపు నీలిరంగు అమెరికన్ జార్జెట్ చీర, దాని మీద టొమాటో పండు ఎరుపు జాకెట్. సన్నటి నడుము దగ్గర, సముద్రానికి 'బీచ్'లా, ఇండియాకు వింధ్య పర్వతాలల్లాగా చిన్నగా పుల్లెత్తుగా ప్రవోకింగ్‌గా 'నోమేన్స్ ల్యాండ్ —

"గుడ్! శేషాద్రీ! నీ సెలక్షన్ అద్భుతం — విష్ యూ సక్సెస్ —" కరుణాకర్ అన్నాడు.

"చూడు — కరుణాకర్! నాకు మూడు రోజులు టైము కావాలి. పరిచయం చేసుకోవాలి, పెంచుకోవాలి, పంచుకోవాలి —" శేషాద్రి అడిగాడు.

"నో ప్రాబ్లం! వారం తీసుకో! కాని ఒక షరతు — "

"చెప్పు — " శేషాద్రి అన్నాడు.

"నాకు మూడు "బి"లు కావాలి రుజువుగా.. ప్రూఫ్ కానిదే నేను డబ్బివ్వను. ఏడు వేలు చిన్న మొత్తం కాదు కదా — ఐ వాన్ట్ కాంక్రీట్ ప్రూఫ్ —"

"బి" అంటే — " శేషాద్రి ప్రశ్నించాడు.

"మొదటి "బి" — ఆ అమ్మాయి లంగా బొందు. రెండో "బి" ఆమె "బ్రా" — మూడోది — "

"నాకు తెలుసు — ఆమె బస్ట్ సైజ్ — " తెలుసున్నట్లు అన్నాడు శేషాద్రి

"కాదు — "బ్రా" సైజ్ తెలిసిన తర్వాత అదంత వూహించలేనిది కాదు

"మరి"

"బంతి పువ్వు — "

ఆశ్చర్యంగా అన్నాడు శేషాద్రి — "బంతి పువ్వా — "

"అవును — అమ్మాయిల్ని ఎస్ చేసేందుకు — నువ్వు స్వీట్లు పట్టుకెళతావు — మల్లెలు, సంపెంగలు, గులాబీలు పట్టుకెళతావ్ — అవేవీ పట్టుకెళ్ళకూడదు — సిరఫ్ బంతిపూలు పట్టుకెళ్ళాలి. .."

"ఛఛ... బంతి పూలా? మల్లెపూలయితే — " శేషాద్రి చిరాగ్గా అన్నాడు.

"ఏం — ఏడు వేలొద్దా — "

* * *

కరుణాకర్ నాలుగో రోజు క్యాంప్





ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజి చదువుతున్నారు.

మంచి తిరిగొచ్చాడు. శేషాద్రి ఆఫీసు గేటు దగ్గరే ఎదురయ్యాడు.

"నా పని మూడో రోజే పూర్తయింది — ఇదిగో ఈ కవర్లో వున్నాయి నీ మూడు "బీ"లు చూసుకో.

"మూడు రోజుల్లో సాధించావా? ఫెంటాస్టిక్ — " ఆశ్చర్యంగా అన్నాడు కరుణాకర్ —

శేషాద్రి లోలోపల నవ్వుకున్నాడు. తన ప్లాన్ సంగతి వీడికి తెలియదు.

ఆ రోజు "వస్త్ర విహార్"కు రమ్మని భార్యకు చెప్పాడు. కామేశ్వరీ బాల అలాగే వచ్చింది. ఎవరో పరాయిదన్నట్టుగా శేషాద్రి తన భార్యనే ఎన్నుకున్నాడు.

ఈ "వెధవ 'కర్' గాడి పొగరణిగింది. పెద్ద 'కాసినోవా' అనుకుంటున్నాడు

అపర మన్మధుడు... ఏడు వేలు హారోం, హరి... బాగా కిలం వదిలింది. తను తెలివిగా ఆలోచించి భార్యను అక్కడకు రప్పించి బోల్తా కొట్టించాడు వీడిని —

"ఏడు వేలు చెక్కా! క్యాషా —" అడిగాడు కరుణాకర్.

"క్యాషే ఇయ్యి — నీకు నేను చాలా ఋణపడి వుంటాను జీవితాంతం. ఎంత అద్భుతమైన అందం.

ఎంత మధురమైన అనుభూతి. ఋషులు తపస్సు చేసి పొందే రంభా పరిష్వంగ సుఖాన్ని మూడు రోజుల్లో సాధించాను. ఓ రకంగా దానికి నువ్వే కారణం — "

శేషాద్రి ఏడువేలువస్తుందన్న ఆనందంతో వుబ్బిపోతూ అన్నాడు.

కరుణాకర్ తన సేల్సు బాగ్ తీసి ఏడువేలు లెక్క పెట్టి ఇచ్చాడు.

అది తీసుకుని తన బేగ్‌లో పెట్టుకుని అడిగాడు శేషాద్రి.

"నువ్వు బంతి పూలే తీసుకెళ్ళమని ఎందుకడిగావ్? — "

"ఆ — అదీ నా స్వానుభవంలే. ఆ మధ్యన, అంటే నువ్వు రాయలసీమ టూర్ వెళ్ళినప్పుడు — ఓ రోజు రోడ్డు మీద వెడుతున్నప్పుడు ఆ మెరుపు తీగె నాకు మార్కెట్‌లో తగిలింది. చూపు, చూపు కలిసింది. మాటా — మాటా కలిపింది. ఇద్దరం హోటల్లో కాఫీ తాగాం ఆ తర్వాత ఇంటికి తీసుకెళ్ళింది. నేను మల్లెపూలు కొంటూ వుంటే వద్దంది — నీలాగే నేనూ అడిగాను — "మల్లెలు ఎందుకు వద్దని?" అందుకామె అంది — "నా భర్త అనుమానవు మనిషి — నలిగిన మల్లెలు చూసి అనుమాన పడ్తాడు. మాడిపోయిన అంట్ల పెనం మొహం వాడూనూ. అదే బంతి పూలయితే తొందరగా వాడవు. వాడినా తెలియవు. బంతి పూలయితే వాడికి అనుమానం రాదని.

నువ్వు టూర్‌లో చాలా రోజులుండిపోయావు. రెండు మూడుసార్లు వెళ్ళి ఆ తర్వాత మానేసాను. నీకు తెలుసుగా "ఐ విల్ నెవ్వర్ డూ ది సేమ్ —"

అందుకే నిన్ను కూడా బంతి పూలు తీసుకెళ్ళమన్నాను. నిన్ను 'సేవ్' చేద్దామని — "

కరుణాకర్ మాటలు చైనీస్ 'సిల్క్ వర్మ్' మిసైల్స్‌లా శేషాద్రి చెవుల్ని చీల్చుకుంటూ, మెదడును కొట్టుకున్నాయి.

— వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్

*